క్లుప్తంగా

వివాదాస్పద భూమి పరిశీలన



కంపెనీ నిర్వాహకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

రాజాపేట : మండలంలోని బేగంపేట గ్రామంలో గల సర్వే నంబర్ 216లో వివాదాస్పద భూమిని సోమవారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పరిశీలించారు. రైతులతో మాట్లాడి సమస్య తెలుసుకున్నారు. పాషా కంపెనీ నిర్వాహకులు 140 ఎకరాలు కొనుగోలు చేశారని, కానీ, పక్కనే ఉన్నభూముల్లోకి కూడా రానివ్వడం లేదని రైతులు ఎమ్మెల్సీకి ఫిర్యాదు చేశారు. తమ భూములను కంపెనీకి అమ్మాలని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. 300 ఎకరాల వరకు కబ్జా చేశారని, అందులో ఎనిమిది ఎకరాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా రోడ్డు వేశారని తెలిపారు. భూముల్లోని గుట్టలను తొలగించేందుకు భారీ యంత్రాలను వినియోగిస్తున్నారని, బ్లాస్టింగ్‌లు చేస్తున్నారని వాపోయారు. ఎమ్మెల్సీ స్పందిస్తూ భూములపై విచారణ ముగిసే వరకు పనులు నిలిపివేయించాలని అధికారులకు సూచించారు. రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరిస్తున్న మందడి మహేందర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : భూదాన్‌పోచంపల్లి మండల తహసీల్దార్‌గా మందడి మహేందర్‌రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కలెక్టరేట్ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహించిన ఆయన బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇప్పటి వరకు తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన శ్రీకాంత్ రెడ్డి భువనగిరికి బదిలీపై వెళ్లారు. నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన మహేందర్ రెడ్డితో పాటు బదిలీపై వెళ్తున్న శ్రీకాంత్‌రెడ్డిని, డిప్యూటీ తహసీల్దార్ నాగేశ్వర్‌రావు, ఎంఆర్ఐ వెంకట్‌రెడ్డి, ఏఆర్ఐ నర్సింహారెడ్డి, రెవిన్యూ సిబ్బంది శాలువా కప్పి సన్మానించారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

ఆత్మకూరు(ఎం): మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సోమవారం సాదాసీదాగా జరిగింది. సమావేశానికి పలు శాఖల అధికారులు గైర్హాజరు కాగా.. మరికొందరూ సకాలంలో సమావేశానిక రాలేదు. మరికొన్ని శాఖల ఉన్నతాధికారులు కాకుండా కింది స్థాయి అధికారులు సమావేశంలో పాల్గొనడంతో మండల ప్రత్యేక అధికారి రాజారామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్వసభ్య సమావేశంలో సమగ్ర సమాచారంతో ఉన్నతాధికారులే హాజరు కావాలన్నారు. సమావేశంలో ఎంపీడీఓ రాములు నాయక్, ఎంఈఓ కొత్త మహదేవరెడ్డి, ఏపీఓ పక్కీరయ్య, ఏపీఓ బి. రమేష్, సీడీపీఓ జోత్స్న పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కులు అందజేస్తున్న నాయకులు

మోత్కూరు : మండలంలోని ముసిపట్ల గ్రామానికి చెందిన తొంట మల్లమ్మ, కేసారాపు ఇందిరా, కంచర్ల రవీందర్ రెడ్డికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కులను సోమవారం మాజీ సర్పంచ్ లు ఫైళ్ల విజయ నర్సిరెడ్డి, తండా సత్తయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సూదగాని పాండు, దేవరపల్లి రంగారెడ్డి, కారుపోతుల శ్రీనివాస్,గడ్డం లక్ష్మయ్య,మహమ్మద్ సమీర్,భూషిపాక రమేష్, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్,మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెంట నగేష్, గొలుసుల దుర్గయ్య,అన్నెపు నర్సింహ, పల్లపు సమ్మయ్య, రెడ్డి,దామరోజు సోమలింగా చారి, మూల నర్సింహ పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్‌ఎస్



ప్రమాద బీమా చెక్కు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

గుండాల : కార్యకర్తలకు అండగా బీఆర్‌ఎస్ ఉంటుందని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన గవ్వల అయిలయ్య ఇటీవల మృతి చెందాడు. బీఆర్‌ఎస్ పార్టీ ప్రమాద బీమా నుంచి మంజూరైన రూ. రెండు లక్షల విలువగల చెక్కును సోమవారం బాధిత కుటుంబ సభ్యులకు ఆమె అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండారు సంధ్య, పాండరి, రామచంద్రు, మౌలాలి, రాజు, రమేష్, లింగయ్య పాల్గొన్నారు.

గ్యాస్ సబ్సిడీ పత్రాలు అందజేత

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మల్లిగూడెంలో మహాలక్ష్మీ పథకానికి సంబంధించిన గ్యాస్ సబ్సిడీ పత్రాలను సోమవారం కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చేపూరి సత్తిరెడ్డి, భాను, సురేష్, సత్యం, వెంకటేష్, రవి పాల్గొన్నారు.

ఏడాదికే యథాస్థితికి!

- గుంతలమయంగా మారిన వంగపల్లి–మోటకొండూర్ రోడ్డు
- రెన్యూవల్ చేసిన స్వల్పకాలానికే ధ్వంసమైన రహదారి
- రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించలేదని విమర్శలు

యాదగిరిగుట్ట రూరల్ : రహదారి నిర్మాణం చేపడితే పదికాలల పాటు పదిలంగా ఉండాలి.. అందుకు పనుల్లో నాణ్యత పాటించేలా అధికారులు పర్యవేక్షణ చేయాలి. కానీ అలాంటివేమీ పాటించకపోవడంతో నిర్మాణాలు చేపట్టిన ఏడాదికే యథాస్థితికి వస్తున్నాయి. అందుకు వంగపల్లి–మోటకొండూర్ రోడ్డే ఉదాహరణ. యాదగిరిగుట్ట మండలం వంగపల్లి నుంచి మల్లిగూడెం, మహబూబ్‌పేట గ్రామాలను కలుపుకుని వయా మోటకొండూర్ మండలం మీదుగా వర్టూర్, చందేపల్లి, పల్లెపహాడ్, ఆత్మకూరు మండలంలోని కప్రాయపల్లి వరకు 2023 ఫిబ్రవరిలో రూ.5.52 కోట్లతో 35.5 కిలోమీటర్ల మేరకు రెన్యూవల్ బీటీ రోడ్డు వేశారు. వంగపల్లి నుంచి వయా మెటకొండూర్ మండలం మీదుగా, ఆత్మకూరు కప్రాయపల్లి వరకు నిర్మించిన రెన్యూవల్ బీటీ రోడ్డు ఏడాదికే అధ్వానంగా తయారైంది. రోడ్డంతా గుంతలమయంగా మారింది. రోడ్డు పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించకుండా రోడ్డు నిర్మిస్తున్నా సంబంధిత అధికారులు పర్యవేక్షించలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో రూ.కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన రోడ్డు స్వల్పకాలానికే యథాస్థితికి చేరాయని పలువురు వాపోతున్నారు. దీనికి తోడు రోడ్డు వేసిన తర్వాత రోడ్డుకు ఇరువైపులా కాంట్రాక్టర్ మట్టిని కూడా పోయించలేదని, దీంతో వాహనాలు రోడ్డు కిందకు వెళ్లినప్పుడు ప్రమాదాలకు గురవుతున్నామని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ధ్వంసమైన రోడ్డుకు మరమ్మతులు చేయించాలని పలువురు స్థానికులు కోరుతున్నారు.



ధ్వంసమైన వంగపల్లి–మోటకొండూర్ రోడ్డు



మల్లిగూడెం సమీపంలో కంకరతేలిన రోడ్డు

నాణ్యత పాటించలేదు



వంగపల్లి–మోటకొండూర్ రెన్యూవల్ బీటీ వేసేటప్పుడు కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతోనే స్వల్పకాలానికే రోడ్డంతా ధ్వంసమైంది. రూ.కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన రోడ్డు స్వల్పకాలానికే యథాస్థితికి చేరడం దారుణం. అధికారులు మేల్కొని రోడ్డుకు మరమ్మతులు చేయాలి.

– ఆరె రమేష్, మహబూబ్‌పేట

రోడ్డు మొక్కుబడిగా వేసినట్టుంది



రెన్యూవల్ బీటీ రోడ్డు మొక్కుబడిగా వేసినట్టుగా ఉంది. ఏడాదికే అధ్వానంగా తయారైంది. మల్లిగూడెం వద్ద పగుళ్లు ఏర్పడి గుంతలు పడ్డాయి. రోడ్డు వేసేటప్పుడు అధికారులు పర్యవేక్షణ చేయకపోవడం వల్లే కొద్ది రోజులకే పాడైపోయింది. అధికారులు కూడా పర్యవేక్షించలేదు.

– చేపూరి సత్తిరెడ్డి, మల్లిగూడెం

అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని శిక్షించాలి



ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లిం జేఏసీ నాయకులు

భువనగిరిటౌన్ : మహ్మద్ ప్రవక్త పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని శిక్షించాలని డిమాండ్ చేస్తూ పట్టణానికి చెందిన ముస్లిం పెద్దలు, యువకులు సోమవారం శాంతియుత ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం జేఏసీ నాయకులు మాట్లాడుతూ ప్రవక్తపరై అనుచిత వ్యాఖ్యలు చేసి ముస్లింల మనోభావాలను దెబ్బతీయడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమం ముస్లిం జేఏసీ నాయకులు ముఫ్తి అజహార్, మౌలానా తౌసిఫ్, మౌలానా ఫెరోజ్, హాఫిజ్ ఇమాద్, హాఫిజ్ సాజీద్,ఇబ్రహీం,ఇమ్రాన్, అబీద్ అలీ, అమీన్, షైక్ మీరా, సలాఉద్దీన్ మజాహార్, సాజీద్, ఏజాజ్, లాయిక్ అహ్మద్, జలీల్, ఇంతియాజ్,యూనుస్, రహీం, సిరాజ్, సల్మా న్, అహ్మద్, సమీర్ పాల్గొన్నారు.

హమాలీ కార్మికులకు ఉపాధి కల్పించాలని ధర్నా



ధర్నా చేస్తున్న హమాలీ కార్మికులు

భువనగిరిటౌన్ : కొత్త వ్యవసాయ మార్కెట్ యార్డ్ హమాలీ కార్మికులకు జీవన ఉపాధి కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షు, ప్రధాన కార్యదర్శులు గోరేటి రాములు, ఎండీ ఇమ్రాన్ డిమాండ్ చేశారు. సోమవారం కొత్త వ్యవసాయ మార్కెట్ యార్డ్ హమాలీ కార్మికులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ హనుమంత్ కె, జెండగేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురుగుల సాకుతో మార్కెట్ యార్డుకు బియ్యం రాకుండా చేసి కార్మికుల ఉపాధి దెబ్బతియొద్దన్నారు. పురుగులు రాకుండా ఎస్. డబ్ల్యూ. సి గోడౌన్ మేనేజర్ లికిత పూర్వకంగా హామీ ఇచ్చారని తెలిపారు. మార్కెటింగ్ శాఖ అధికారులు తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇది కేవలం ప్రైవేట్ గోడౌన్లకు లబ్ధి చేకూరే విధంగా భువనగిరి మార్కెటింగ్ శాఖ అధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, హమాలీ సంఘ నాయకులు వల్దస్ నర్సింహా, నరాల రమేష్, గజ్జి ఐలయ్య, కుంకుంట్ల బొజ్జయ్య, అందె మల్లేష్, చంద్రయ్య, గొర్ల బాలనర్సింహా, కష్ణ, జగన్, వెంకటేష్, లింగస్వామి, ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పాలస్తీనాపై దాడులను ఖండించాలి



ప్లకార్డులు పట్టుకుని నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

భువనగిరిటౌన్ : పాలస్తీనాపై ఇజ్రాయిల్ జరుపుతున్న దాడులను ఖండించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పాలస్తీనా ప్రజలపై మారణ హోమం రోజురోజుకు తీవ్రతరం అవుతుందన్నారు. ఏడాదిగా లక్షలాదిమంది పాలస్తీనా ప్రజలు మృత్యువాత పడుతున్నారన్నారు. అంతర్జాతీయ చట్టాలు మానవతా పరిస్థితులను పూర్తిగా విస్మరించడంతో ఇజ్రాయిల్ రాజ్య హింస విస్తరిస్తుందన్నారు. పాలస్తీనాలో న్యాయం కోసం పోరాటానికి ప్రపంచ దేశాలు అవిశ్రాంతంగా అలుపెరుగని పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం పాలస్తీనాలో శాంతి నెలకొల్పేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సోమన సబిత, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్, సీపీఐ భువనగిరి పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య, పట్టణ సహాయ కార్యదర్శి చింతల మల్లేశం, పట్టణ కార్యవర్గ సభ్యులు చొప్పరి సత్తయ్య, కౌన్సిల్ సభ్యులు చిక్క భిక్షపతి, అబ్బులు, నాయకులు చిక్క నరసయ్య, విద్యార్థి సంఘాల నాయకులు సుమన్, సూరారం కళ్యాణ్, సీహెచ్ ధనుష్ పాల్గొన్నారు.

అమెరికా అండతోనే పాలస్తీనాపై దాడులు

భువనగిరిటౌన్ : అమెరికా అండతోనే ఇజ్రాయిల్ పాలస్తీనాపై దాడులు చేస్తుందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు బట్టుపల్లి అనురాధ విమర్శించారు. సోమవారం భువనగిరిలో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలు, ఆసుపత్రులను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయిల్ ఈ దాడులకు పాల్పడిందన్నారు. అత్యంత క్రూరమైన యుద్ధంతో దాదాపు 41 వేల మంది మరణించారన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దాసరి పాండు, సీపీఎం మండల కార్యదర్శి దయ్యాల నరసింహ, గడ్డం వెంకటేష్, వనం రాజు, ఓవల్ దాస్ అంజయ్య, అబ్దుల్లాపురం వెంకటేష్, కల్లూరి నాగమణి, బోడ భాగ్య, చింతల శివ, వల్లబుదాసు రాంబాబు పాల్గొన్నారు.

వైద్యశాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు



రాజాపేట ప్రభుత్వ ఆస్పత్రిలో బతుకమ్మ ఆడుతున్న ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు



వలిగొండ : ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో బతుకమ్మ ఆడుతున్న వైద్య సిబ్బంది

రాజాపేట : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి లో సోమవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులు తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చి ఆస్పత్రి ఆవరణలో బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో డాక్టర్ భరత్‌కుమార్, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆవరణలో సోమవారం బతుకమ్మ తుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల పూలతో వైద్య సిబ్బంది బతుకమ్మలు పేర్చి ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి యశోద, స్థానిక వైద్యులు స్వర్ణలత, తేజశ్వీ, జ్యోతి,స్వామీ, శాంతి కుమార్, సూపర్వైజర్లు సువర్ణ కుమారి, మరియమ్మ, భాగ్యమ్మ, వెంకటేశ్వర్లు, శౌరి, ఏఎన్ఎమ్ లు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులన్నీ బీఆర్‌ఎస్ మంజూరు చేసినవే



మాట్లాడుతున్న బీసు చందర్‌గౌడ్

ఆత్మకూరు(ఎం): కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులన్నీ గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం మంజూరు చేసినవేనని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ విమర్శించారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు అవుతున్న ఏ ఒక్క పనిని మొదలు పెట్టారో చెప్పాలని డిమాండ్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్మాణం చేసిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఆలేరు నియోజక వర్గానికి నీళ్లు వస్తున్నాయే తప్పా కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా వచ్చినవి కాదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లు తెచ్చిన ఘనత బీఆర్‌ఎస్‌దేనన్నారు. ఆయన వెంట జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, పంజాల వెంకటేష్, కోరె భిక్షపతి, నాయకులు నాతి రాజు, కోరె వెంకన్న, మల్లేల పర్వతాలు, మామిడి శ్రీనువాస్‌రెడ్డి, సుంచు నాగరాజు, నాతి స్వామి తదితరులు పాల్గొన్నారు.

సంచార జాతుల సంక్షేమానికి నిధులు కేటాయించాలి



మాట్లాడుతున్న చెన్నబత్తిని బుద్ధ యాదగిరి

భూదాన్‌పోచంపల్లి : సంచారజాతుల సంక్షేమానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని తెలంగాణ మందులకుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెన్నబత్తిని బుద్ధ యాదగిరి అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలో నిర్వహించిన సంచారజాతుల సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సంచారజాతులు విద్యా, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక రంగాల్లో చాలా వెనుకబాటుకు గురయ్యారన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన సంచారజాతుల ఆర్థిక పరిస్థితులు మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమాశంలో పలువురు సంచార జాతుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తాం

సంస్థాన్ నారాయణపురం: గ్రామాల్లో సామాజిక సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తామని వాసవి క్లబ్ నల్లగొండ జిల్లా గవర్నర్ రాచర్ల కమలాకర్ అన్నారు. సోమవారం మండలంలోని జనగాం గ్రామ పంచాయతీకి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గజవెల్లి సావిత్రమ్మ కుంటుంబ సభ్యుల సహకారంతో 11 సిమెంట్ బెంచీలను బహూకరించారు. కార్యక్రమంలో గజవెల్లి సతయ్య, యాదయ్య, వెంకటరమణ, వేణు, ప్రసన్న, కలకోట లక్ష్మయ్య, బండారు వెంకటేశ్వర్లు, సురేష్‌కుమార్ పలువురు వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన రావుల నగేశ్ ఇటీవల మృతి చెందాడు. సోమవారం జెడ్పీహైస్కూల్ 2005–06 ఎస్సెస్సీ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు బోగ సాయికుమార్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి రూ.30,500ల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పుప్పాల రవి, భారత బెనర్జీ, రాము తదితరులు పాల్గొన్నారు.

గోదావరి జలాలతో ఆలేరు సస్యశ్యామలం

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



బిక్కేరు వాగులో పారుతున్న గోదావరి జలాలకు హారతి ఇస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

గుండాల : గోదావరి జలాలతో ఆలేరు నియోజకవర్గం సస్యశ్యామలమవుతుందని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. బ్రాహ్మణపల్లి బిక్కేరు వాగులో పారుతున్న గోదావరి జలాలకు సోమవారం ఆయన ప్రత్యేక పూజలు చేసి హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు ప్రాంత ప్రజలకు సాగు నీరు అందించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో చర్చించి గోదావరి జలాలతో ఆలేరు ప్రాంత రైతుల కాళ్లు కడుగుతున్నామన్నారు. బిక్కేరు వాగు పారితే భూగర్భ జలాలు పెరిగి వాగు బోర్లలో నీరు అంది యాసంగి వ్యవసాయాన్ని సాగు చేసుకోవచ్చన్నారు. బీఆర్ఎస్ నాయకుల పుణ్యం వల్లనే సాగు నీరు వస్తుందని చెప్పడం సిగ్గు చేటన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీకి, నాయకులకు ప్రజలు బుద్ధిచెబుతారని అన్నారు. ఆలేరు ప్రాంతానికి సాగు నీరు అందించేందుకు కృషి చేసిన సీఎం సీఎంకు, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్, జనగామ ఉపేందర్‌రెడ్డి, స్థానిక నాయకులు మధు, నారాయణ, అశోక్, యాదగిరి, రాజిరెడ్డి, కొండల్‌రెడ్డి, ఇమ్మడి దశరథ గుప్తా, బండారు వెంకటేష్, మంజుల పాల్గొన్నారు.

బునాదిగాని కాల్వ పనులు త్వరలో ప్రారంభిస్తాం : ప్రభుత్వ విప్

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం), మోత్కూరు, మోటకొండూరు ప్రాంతాలకు సాగునీరు అందించే బునాదిగాని కాల్వ మిగులు పనులను ఆరునెలల్లో ప్రారంభిస్తామని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బునాదిగాని కాల్వ పనులను పూర్తి చేసి సాగునీరు అందించాలని సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కోరడంతో ప్రభుత్వం అందుకు అంగీకరించి త్వరలో నిధులను మంజూరు చేయనున్నట్లు తెలిపారు. బునాదిగాని కాల్వ పూర్తితో మండలంలోని 22 గ్రామాలకు కొండపోచమ్మ ద్వారా గోదావరి జలాలు అందుతాయన్నారు. మూసీ సుందరీకరణ చేసి రైతులకు సాగునీరును, తాగునీరు అందించడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. అనంతరం పారుపల్లి–బ్రహ్మణపల్లి గ్రామాల మధ్య బిక్కేరు వాగులో గోదావరి జలా లకు పూజలు నిర్వహించారు. ఆయన వెంట డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, కందడి అనంతరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, మోతె పిచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ తండ మంగమ్మ, మాజీ జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, మాజీ ఎంపీటీసీ దిగోజు నర్సింహా చారి, మల్లేశం గౌడ్, సిద్దులు, తండ శ్రీశైలం పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహా చండీదేవి అవతారంలో అమ్మవారు



బొమ్మలరామారం : పూజలు చేస్తున్న భక్తులు



చౌటుప్పల్ : అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, నాయకులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత సోమవారం భక్తులకు లలితాత్రిపురసుందరీదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ప్రారంభించారు. కార్యక్రమాల్లో ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మంచికంటి భాస్కర్ గుప్త, కౌన్సిలర్ కాంశెట్టి శైలజభాస్కర్, కాంశెట్టి చంద్రశేఖర్, పాలడుగు వెంకటేశం, సత్తయ్య, ప్రభాకర్, అంజయ్య, శ్రీనివాస్, అశోక్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండల కేంద్రంలోని శివ యువజన సంఘం, మర్యాల, తిమ్మాపూర్, నాగినేనిపల్లి గ్రామాల్లో నెలకొల్పిన దుర్గామాత సోమవారం మహా చండీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. మండల కేంద్రంలో నెలకొల్పిన దుర్గామాత వద్ద కుక్కదువ్వ గణేష్,జూపల్లి ప్రశాంత్‌లు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ గూదే బాల్ నర్సింహ, కుషంగల సత్యనారయణ,రాజేష్ పైలెట్, తంతపల్లి సత్తిరెడ్డి, పాపిరెడ్డి, పెంటారెడ్డి,ప్రవీణ్ గౌడ్, మోహన్ రావు, శివ యూత్ సభ్యులు శ్రీకాంత్ గౌడ్, కృష్ణచారి, రాజు, దామోదర్ గౌడ్,కేంసారం రావి, కుమార్, అనిత నేత, సంతు చారి పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని శ్రీ కనకదుర్గామాత దేవాలయంలో సోమవారం సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవాలయ పురోహితులు సముద్రాల కరుణాకరచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బీసు ధనలక్ష్మి, దొంతరబోయిన నవ్య పాల్గొన్నారు.



ఆత్మకూరు(ఎం) : సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్న మహిళా భక్తులు

గుండాల : మండల కేంద్రంలో నెలకొల్పిన దుర్గామాతా వద్ద సోమవారం సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వరలక్ష్మి, లక్ష్మి, పద్మ పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలోని రాక్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత వద్ద సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష కుంకుమార్చన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.

సంస్థాన్ నారాయణపురం : దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం అమ్మవారు అన్నపూర్ణాదేవీగా భక్తులకు దర్శనం ఇచ్చారు. పుట్టపాక గ్రామంలో దుర్గామాత ఉత్సవకమిటీ అధ్యర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జక్కిలి అయిలయ్యయాదవ్. దోనూరి జైపాల్‌రెడ్డి, నోముల మాధవరెడ్డి, నర్సింహ, ఏపూరి సతీష్, గజం సత్యనారాయణ, వంశీకృష్ణ, మెరుగు సత్యం, జక్కలి విక్రం తదితరులు పాల్గొన్నారు.



గుండాల : కుంకుమార్చన పూజలు చేస్తున్న మహిళలు



రాజాపేటలో..

ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలం

ఆలేరురూరల్ : ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని బీఆర్‌ఎస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షుడు పుట్ట మల్లేషం, గంగుల శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని దొంతిరి సోమిరెడ్డి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గోదావరి జలాలతో నియోజకవర్గంలో ఎన్ని చెరువులు నింపారో చెప్పాలన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక కాంగ్రెస్ నాయకులు పూటకో మాట మాట్లాడుతున్నారని విమర్శించారు. కాళేశ్వరం ద్వారా మల్లన్నసాగర్‌కు నీరందించిన ఘనత కేసీఆర్‌దే దక్కిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించడంతోనే గంధమల్లకు నీరు వచ్చిందన్నారు. మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ నిజాలు మాట్లాడుతుంటే కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో సెక్రటరీ జనరల్ రచ్చ రామనర్సయ్య, కందుల శంకర్, పత్తి వెంకటేష్, మాజీ సర్పంచ్ లక్ష్మీప్రసాద్‌రెడ్డి, పాండరి, బేతిరాములు, కొలుపుల హరినాథ్, జూకంటి ఉప్పలయ్య, భరత్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ రెవెన్యూ అధికారులుగా పదోన్నతులు కల్పించాలి

మోత్కూరు : గతంలో వీఆర్‌ఏలుగా పని చేసి రికార్డు అసిస్టెంట్లుగా నియామకమైన వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కొత్త రెవెన్యూ చట్టంలో గ్రామ రెవెన్యూ అధికారులుగా పదోన్నతులు కల్పించాలని రికార్డు అసిస్టెంట్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దాసరి వీరన్న కోరారు. సోమవారం మోత్కూరులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో రెవెన్యూ అసిస్టెంట్లుగా విధులు నిర్వహించిన అనుభవం ఉన్నందున తమకు అవకాశం కల్పించాలన్నారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు చిత్తలూరు స్వామి, బుంగ చరణ్‌రాజ్, ఈదుల బాలస్వామి, బాదె భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

వలిగొండ : మండలంలోని మొగిలిపాక గ్రామంలో నెలకొన్న ప్రజా సమస్యలు పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. సోమవారం మొగిలిపాక గ్రామంలో నిర్వహించిన సీపీఎం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మొగిలిపాక గ్రామంలో పశు వైద్యశాల లేక రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారన్నారు. పశువులతోపాటు గొర్రెల మేకలకు వివిధ రకాల వ్యాధులు వచ్చినప్పుడు ఇతర గ్రామాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే పశు వైద్యశాల ఏర్పాటు చేసి పశువుల డాక్టర్‌ను నియమించాలన్నారు. అదేవిధంగా గ్రామంలో మూతపడ్డ ప్రభుత్వ పాఠశాలను పునరుద్ధరించి విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం విద్యను అందించాలన్నారు. అనంతరం గ్రామ కార్యదర్శిగా గుండెపురి నరసింహను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మామిడి వెంకట్ రెడ్డి, మొగిలిపాక గోపాల్, సంగి శ్రీనివాస్,మొగిలిపాక జంగయ్య, మద్ద నరసింహ, సాగర్ పాల్గొన్నారు.

రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ 18న నిర్వహించనున్న కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొలగాని జయరాములు పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో కల్లు గీత కార్మిక సంఘం ఆఫీస్ బేరర్ సమావేశం ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రాగీరు కృష్ణయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సదస్సుకు జిల్లా నుంచి అధిక సంఖ్య పాల్గొనాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, గాజుల ఆంజనేయులు, బత్తిని భిక్షం, దూపటి వెంకటేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బొలగాని జయరాములు